# నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 114 | పేజీలు: 4 | వెల: 4/- | సోమవారం 18, నవంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నేడు ప్రజావాణి రద్దు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):



నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించనున్నందున 18వ తేదీన సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అధికారులు అందరూ గ్రూప్- 3 పరీక్షల నిర్వహణలో ఉంటారని అందు వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులు తీసుకొని దూర ప్రాంతాలను నుండి కలెక్టరేట్ కు వచ్చి అసౌకర్యానికి ఇబ్బంది పడకాకూడదని తెలిపారు.



## ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యామా?

- లక్షా 50 వేల కోట్ల నిధులు రిజర్వ్ బ్యాంక్ ఇస్తుందా?
- ముందు మూసీలో కలుస్తున్న కాలుష్యం, డ్రైనేజీ వాటర్ రాకుండా ఆపాలి
- మూసీ నిద్ర చేశాం.. ఇక్కడ ఎటువంటి దుర్గంధం రావడం లేదు
- కేసీఆర్ మూసీ బ్యూటిఫికేషన్ చేయలేదు
- ఇప్పుడు రేవంత్ రెడ్డి ఇండ్లు కూల్చుతూ కొత్త పల్లవి ఎత్తుకున్నడు
- రేవంత్ రెడ్డి బస్తీల్లో పాదయాత్ర చేయాలి. . నేను కూడా పాదయాత్ర చేస్త.
- ముగిసిన కిషన్ రెడ్డి మూసీ నిద్ర కార్యక్రమం
- మూసీ పరివాహక ప్రాంతంలో నీ ఆంబోజి శంకరమ్మ ఇంట్లో రాత్రి బస..
- స్థానిక నేతలతో కలిసి అక్కడే నిద్రించిన కేంద్రమంత్రి
- అంబర్‌పేట తులసిరామ్ నగర్‌లో బస్తీని సందర్శించిన కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర రథసారథి కిషన్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 17(నమస్తే ఉదయం):
పేద ప్రజల పైన రాష్ట్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించింది. ఇండ్లు కూల్చుతోంది. పేద ప్రజల ఇండ్లపై బుల్డోజర్లు ఎక్కిస్తాం.. అడ్డొమొచ్చినవారిపై తొక్కిస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎప్పుడు బుల్డోజర్లతో తమ ఇండ్లు కూల్చుతారేమోననే భయంతో స్థానిక ప్రజలు బతుకుతున్నారు. అంబర్‌పేట తులసి రామ్ నగర్‌లో బస్తీ వాసులైన అంబోజీ శంకరమ్మ ఇంట్లో రాత్రి బస చేశాను. శంకరమ్మ భర్త రిక్షా నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. తన నలుగురు కుమారులు నాలుగు ఫ్లోర్లలో నివాసముంటున్నారు. గత 30-40 సంవత్సరాల నుంచి ఇక్కడే నివాసముంటున్నాం.. ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రి తమ ఇండ్లు కూల్చుతామని ప్రకటించారు. తమ ఇల్లు కూల్చితే ఎక్కడివెళ్లి బతకాలంటూ ఆవేదన చెందుతున్నారు.

ఈ ప్రాంతంలో ఇంటింటికి కూడా ఒక శంకరమ్మ కథ కనపడుతుంది.వారి బాధ కనిపిస్తోంది. సీఎం రేవంత్ ఇండ్లు కూల్చుతామని ప్రకటించిన తర్వాత, ఆ భయం, ఆవేదనతో సుమారు 9 మంది గుండెపోటుతో మరణించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా పరిపాలన అన్నారు. కాని, పేదల ఇండ్లు కూల్చే కార్యక్రమానికి పూనుకున్నారు.

ఇండ్లు కూల్చడమే ఇందిరమ్మ రాజ్యామా? రాష్ట్రంలో ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణం కోసం ఏ ఒక్క కాలనీలో కూడా శంకుస్థాపన చేయలేదు. కానీ, మూసీ పరివాహక ప్రాంతాల్లో పేదల ఇండ్లు కూల్చుతోంది. మూసీ సుందరీకరణ- పునరుజ్జీవం ప్రాజెక్టు పూర్తి కావాలంటే వేలాది మంది పేదల ఇండ్లు నేలమట్టం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేదలకు నిలువనీడ లేకుండా చేయాల్సి వస్తుంది.

లక్షా 50 వేల కోట్ల నిధులు రిజర్వ్ బ్యాంక్ ఇస్తుందా? లేక ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తుందో తెలియదు. కానీ, ఇండ్లు కూల్చకుండా ప్రాజెక్టు పూర్తి చేయాలి. నగరంలో సుమారు కోటిమంది ఉపయోగిస్తున్న వాటర్ నుంచి వస్తున్న డ్రైనేజీ మూసీలో కలుస్తున్నది. హైటెక్ సిటీ, బోరబండ, ముషీరాబాద్, సనత్ నగర్ .... ఇలా అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ నీరు మూసీలోనే కలుస్తున్నది. ముందు డ్రైనేజీ నీరు మూసీలో కలవకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. కుత్బుల్లాపూర్ నుంచి మొదలు అనేక ప్రాంతాల్లో పరిశ్రమలు, మల్టీనేషనల్ కంపెనీల నుంచి వస్తున్న కాలుష్యం మూసీలో కలుస్తున్నది. ముందు ఇండ్లు కూలగొట్టడం కాదు.. మూసీలో కలుస్తున్న కాలుష్యం, డ్రైనేజీ వాటర్ రాకుండా ఆపాలి. మూసీ ప్రక్షాళన కోసం చేస్తున్న ప్రాజెక్టు డీపీఆర్ కు ఎంత ఖర్చవుతుంది? నిధులు ఎక్కడి నుంచి తీసుకొస్తారనేది ప్రజలకు తేల్చాలి.

ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికేనా? కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం కోసమేనా? ప్రభుత్వం స్పష్టం చేయాలి. మూసీ నదిలోకి కృష్ణా, గోదావరి నదుల్లో ఎక్కడి నుంచి నీరు తీసుకురాబోతున్నారనేది చెప్పాలి. రానున్న ఐదేళ్లలోనే నల్లగొండ జిల్లాకు తాగు, సాగు నీరందించాలి. ప్రజలను ఆదుకోవాలి. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లు కూల్చడం సరికాదు.

మూసీ నిద్ర చేశాం.. ఇక్కడ ఎటువంటి దుర్గంధం రావడం లేదు. ఏ ఒక్కరు కూడా తమ ఇల్లు ఖాళీ చేసి.. మరోచోట ఇల్లు కావాలని ప్రజలు అడగలేదు. రేవంత్ రెడ్డి కి ఏ రాత్రి ఏ కలవచ్చిందో కానీ... రెక్కాడితే డొక్కాడని పేదలు నివాసముంటున్న జాగపైన ఆయన కన్నుపడింది.

వేలాది మంది పేద ప్రజలను నిరాశ్రయులను చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలి. ఏండ్ల తరబడి నుంచి కూలీ చేసుకుని, కష్టపడి ఇండ్లు కట్టుకున్నాం ఆ ఇండ్లను కూలగొడితే ఎక్కడికిపోవాలంటూ ప్రజలు బాధపడుతున్నరు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగా వెళ్లకూడదని కోరుతున్నాం.

## వీరుల గడ్డలో విద్రోహులు
## శిందే..అజిత్ పవార్..అశోక్ చవాన్...

- అబద్దాల పోటీలో నెంబర్ వన్‌గా నిలిచే వ్యక్తి ప్రధానమంత్రి మోదీ...
- రైతుల రుణమాఫీకి రూ.18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం..
- మహారాష్ట్రలో రైతులకు రూ.3 లక్షల రుణమాఫీ...
- కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి..
- మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మహారాష్ట్ర,నవంబర్ 17(నమస్తే ఉదయం):
ఛత్రపతి శివాజీ... జ్యోతి బాపూలే.. బీఆర్ అంబేద్కర్.. బాలా సాహెబ్.. శరద్ పవార్ వంటి యోధులు నేలలో ఇప్పుడు ఏక్ నాథ్ శిందే... అజిత్ పవార్.. అశోక్ చవాన్ వంటి విద్రోహులు తయారయ్యారని.. వారు గుజరాత్ గులాంలుగా మారారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు... మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా నయాగామ్, భోకర్, నాందేడ్ ప్రచార సభల్లో ఆయన ఆదివారం ప్రసంగించారు.

సోలాపూర్‌లో విలేకరులతో మాట్లాడారు. అబద్ధాల పోటీలు పెడితే దేశంలో నెంబర్ వన్‌గా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిలుస్తారని ముఖ్యమంత్రి విమర్శించారు. ఆటో డ్రైవర్‌గా ఉన్న ఏక్‌నాథ్ శిందేను మంత్రి వరకు బాలాసాహెబ్ కుటుంబం తీసుకువచ్చిందని...సొంత కుమార్తెను కాదని అజిత్ పవార్‌ను శరద్ పవార్ ఉప ముఖ్యమంత్రి చేశారని... అశోక్ చవాన్... ఆయన తండ్రి శంకర్ రావు చౌహాన్‌ను కాంగ్రెస్ పార్టీ.. గాంధీ కుటుంబం ముఖ్యమత్రులుగా చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.

ఆ ముగ్గురు విద్రోహులుగా మారి వీరుల నేలను అవమానాలపాలు చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో తమ ప్రభుత్వం 50 రోజుల్లోనే రూ.18 వేల కోట్లను రైతుల రుణమాఫీకి వారి ఖాతాల్లో వేసిందని తెలిపారు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతులకు రూ.3 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

తెలంగాణలో రుణమాఫీతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. రూ.500కే సిలిండర్.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్న నయాగామ్ శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మీనల్ పాటిల్ ఖత్‌గావ్‌కర్, భోకర్ అభ్యర్థి తిరుపతి కదమ్ కొండేకర్, దక్షిణ సోలాపూర్ అభ్యర్థి చేతన్ నరోటే, నాందేడ్ లోక్‌సభ ఉప ఎన్నికకు సంబంధించి కాంగ్రెస్ అభ్యర్థి రవీంద్ర చౌహాన్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ర్యాగింగ్ బాధ్యులపై చర్యలు

- ఖమ్మం ఘటనపై మంత్రి దామోదర రాజనర్సింహ ఆగ్రహం
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం
- ర్యాగింగ్ పేరిట భవిష్యత్ పాడుచేసుకోవద్దని విద్యార్థులకు సూచన

హైదరాబాద్, నవంబర్ 17(నమస్తే ఉదయం):



మెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ ఘటనలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అన్ని కాలేజీల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారం తీసుకోవాలన్నారు.

ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడకుండా చూడాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. తమ జూనియర్లతో సీనియర్ స్టూడెంట్స్ ఫ్రెండ్లీగా ఉండాలి తప్పితే, ర్యాగింగ్ పేరిట వారిని భయాందోళనకు గురి చేయొద్దన్నారు.



## మణిపూర్‌లో మళ్లీ మంటలు?

మణిపూర్, నవంబర్ 17(నమస్తే ఉదయం):
ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మరోసారి అట్టుడుకుతుంది మణిపూర్‌లో హింస మళ్ళీ చెలరేగింది. ఇంఫాల్ లో ముగ్గురు మంత్రులు, ఆరుగురు ఎమ్మెల్యేల ఇళ్లపై కొందరు దుండగులు, దాడి చేశారు. ఇళ్లకు నిప్పు పెట్టారు. దాడుల నేపథ్యంలో ఐదు జిల్లాల్లో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. మణిపూర్‌లోని పలు చోట్ల ఇంటర్నేట్ సేవలను నిలిపివేసింది. జిరిబామ్ జిల్లాలో అనుమా నాస్పదంగా మరణించిన ముగ్గురు వ్యక్తులకు న్యాయం చేయాలని కోరుతూ ఆందోళనకారులు నిరసనలకు దిగారు.
24 గంటల్లో హంతకులను అరెస్టు చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సీఎం బిరెన్ సింగ్ అల్లుడి ఇళ్లతో సహా ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందు నిరసనకారులు ఆందోళనకు దిగారు. ఆ తర్వాత ఇళ్లకు నిప్పు పెట్టినట్లు పోలీసులు తెలిపారు. భద్రత దళాలు ఆందోళన కారులపై టియర్ గ్యాస్ ప్రయోగించి చెదరగొట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## వరంగల్ ప్రజల దశాబ్దాల నాటి చిరకాల వాంఛ నెరవేరింది

- మామునూరు ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు రూ.205 కోట్లను విడుదల చేస్తూ జీవో విడుదల పట్ల మంత్రి కొండాసురేఖ హర్షం
- తన రాజకీయ ప్రస్థానంలో మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటు మైలురాయిగా నిలుస్తుందన్న మంత్రి
- మామునూరు ఎయిర్ పోర్టును పట్టుబట్టి తెచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి
- కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు వరద ముంపు నివారణ పనుల నిమిత్తం మరో 160.92 కోట్లు విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్న మంత్రి సురేఖ



వరంగల్,నవంబర్ 17(నమస్తే ఉదయం):
మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను కేటాయిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామత్యులు కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. మామునూరు ఎయిర్ పోర్టు ఏర్పాటు తన రాజకీయ ప్రస్థానంలో మైలురాయిగా నిలిచిపోతుందని అన్నారు.

వరంగల్ బిడ్డనైన తాను మంత్రిగా వున్న సమయంలో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ అయిన మామునూరు ఎయిర్ పోర్టుకు మోక్షం లభించడం ఎంతో భావోద్వేగాన్ని కలిగిస్తున్నదని మంత్రి సురేఖ పేర్కొన్నారు. మామూనూరు ఎయిర్ పోర్టు ఏర్పాటుకు పట్టువదలకుండా శ్రమించి అనుకున్నది సాధించిన సీఎం రేవంత్ రెడ్డి గారికి ఈ సందర్భంగా మంత్రి సురేఖ కృతజ్ఞతలు తెలిపారు.

దీంతో పాటు వర్షాకాలంలో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు పొంచి వున్న ముంపును నివారించేందుకు గాను అవసరమైన పనులు చేపట్టే నిమిత్తం రూ. 160.92 కోట్లను విడుదల చేస్తూ ప్రభుత్వం మరో జీవో విడుదల చేయడం పట్ల మంత్రి సురేఖ సీఎం రేవంత్ రెడ్డిగారికి ధన్యావాదాలు తెలిపారు.

## తెలంగాణను ఆగం చేసినందుకా...

- అసలు రాష్ట్రంలో పాలన అనేది ఒకటి ఉంటే కదా..? ఇంతకంటే దిక్కుమాలిన ప్రకటన ఇంకోటి ఉంటదా?
- రాష్ట్ర ప్రభుత్వ పాలనపై ఏఐసీసీ సంతృప్తి చెందిందా ?
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నాస్త్రాలు

హైదరాబాద్, నవంబర్ 17(నమస్తే ఉదయం):



ఇంతకీ ఎందుకు.. ఏఐసీసీకి అంత సంతృప్తి? తెలంగాణ రైతులకు సంకెళ్లు వేసినందుకా? అమాయకులైన అన్నదాతలను జైలులో పెట్టినందుకా? కొడంగల్ లో బలవంతంగా భూములు గుంజుకున్నందుకా? కొనుగోలు కేంద్రాల్లో రైతులను బలిపశువులను చేస్తున్నందుకా ?

మూసీ ప్రాజెక్టులో భాగంగా వేల ఇళ్ల కూల్చివేతకు సిద్ధమైనందుకా? హైడ్రా పేరిట పేద ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నందుకా? ఏడాది కావస్తున్నా గ్యారెంటీ కార్డును పాతాళంలో పాతిపెట్టి నందుకా? రెండు లక్షల ఉద్యోగాల హామీ అమలును గాలికి వదిలేసినందుకా? తెలంగాణ ప్రగతికి బ్రేకులు వేసి.. ఆర్థికంగా దివాలా తీయిస్తున్నందుకా? సంక్షేమానికి సమాధి కట్టి.. అభివృద్ధికి అడ్రస్ లేకుండా చేసినందుకా? తెలంగాణలోని సకల రంగాలను.. సబ్బండ వర్గాలను దగా చేసినందుకా.. మొత్తంగా తెలంగాణను ఆగం చేసినందుకా.. మీ అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అంతటి సంతృప్తి ? ఢిల్లీకి అందుతున్న వేల కోట్ల మూటలు చూసి మీరెంత మురిసి పోయినా.. మాటిచ్చి మోసం చేసిన ముఖ్యమంత్రిని.. గ్యారెంటీ కార్డు ఇచ్చి గారడీ చేసిన కాంగ్రెస్ పార్టీని చూసి, నాలుగు కోట్ల తెలంగాణ సమాజం మాత్రం రగిలిపోతోంది. కనికరం లేని కాంగ్రెస్ పాలనకు కర్రుగాల్చి వాతపెడుతుంది.

## గురుకులాల్లో విద్యార్థుల మృత్యు ఘోష
## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం!

- మాజీ మంత్రి హరీష్ రావు
- తెలంగాణ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు, ఆత్మహత్యలతో మరణ మృదంగం

హైదరాబాద్, నవంబర్ 17(నమస్తే ఉదయం):



గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటు. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయిన దుస్థితి.

ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి, కానీ చేతలు మాత్రం గడప దాటడం లేదు. గురుకులాల భోజనంలో నాణ్యత లేకుంటే జైలుకే అని బాలల దినోత్సవం నాడు సిఎం ప్రగల్భాలు పలకడం తప్ప, ఎలాంటి కార్యచరణకు దిక్కులేదు. సంగారెడ్డి జిల్లా బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిన్న మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసింది. ఎంతో భవిష్యత్తు కలిగిన విద్యార్థులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూడడం శోచనీయం. ఈ చావులు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే. దీనికి సీఎం రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలి.

వాంకిడిలో గురుకులంలో పాఠాలు వినాల్సిన విద్యార్థిని గత 17 రోజులుగా నిమ్స్‌లో వెంటిలేటర్‌పై కొట్టుమిట్టాడుతున్నది. కారణం ఎవరు.? ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల కలను సాకారం చేయాలనుకున్న బాసరలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బలవన్మరణానికి కారణం ఎవరు?

సంగారెడ్డి బీసీ గురుకులంలో ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారి ఆత్మహత్యకు కారణం ఎవరు?

ఇలా చెప్పుకుంటూ పోతే, గురుకులాలలో గత 11 నెలల్లో సగటున నెలకు ముగ్గురు ప్రాణాలు కూలిపోతున్నారు, ఈ మరణాలకు కారణం ఎవరు?

ప్రతిష్టాత్మకమైన బాసర ట్రిపుల్ ఐటీ లోనూ ఇదే దుస్థితి కొనసాగడం దురదృష్టకరం. ఘనత వహించిన కాంగ్రెస్ పాలనలో ముగ్గురు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ మరణాలకు కారణం ఎవరు ?

బీఆర్ఎస్ పాలనలో దేశానికి రోల్ మోడలుగా నిలిచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రోజురోజుకి దిగజారిపోతుండడం బాధాకరం. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గురుకులాలు నరకకూపాలుగా మారాయి.

విద్యాశాఖతో పాటు సంక్షేమ శాఖ, గిరిజన శాఖ, మైనార్టీ శాఖలు నిర్వహణలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యం, అభం శుభం తెలియని విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

స్వయంగా ముఖ్యమంత్రి నిర్వహించే శాఖల పరిస్థితే ఇలా ఉంటే, ఇక మిగతా శాఖల పనితీరు గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇంకెంతమంది చిన్నారులు ప్రాణాలు కోల్పోవాలి ముఖ్యమంత్రి గారు? ఇంకెప్పుడు మీ కార్యచరణ మొదలుపెట్టి విద్యార్థులను కాపాడుతారు? ఈ చావులకు ప్రభుత్వం బాధ్యత వహించి, చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.



కుస్తీ పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## విజేతలకు షీల్డ్ అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, నవంబరు 17(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్‌లో గల రాంబాగ్ గ్రౌండ్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ కుస్తీ పోటీలు ఘనంగా ఆదివారం జరిగిన ఈ కుస్తీ పోటీలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విజేతలకు బహుమతులు ప్రధానం ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## హైదర్‌గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ఘనంగా శంకు పూజ

**రాజేంద్రనగర్, నవంబరు 17(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ లోని హైదర్గూడ శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయంలో ఆదివారం శంకు పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య దేవాలయ పునర్నిర్మాణమికి సంబంధించిన



శ్రీ పోచమ్మ ఆలయంలో శంకు పూజ నిర్వహిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

శంకు పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోచమ్మ దేవాలయం అధ్యక్షుడు సోమారం రాజ్ కుమార్, గోదల భాస్కర్, సోమవారం రవీందర్, గోదల చంద్రయ్య, మద్దూరి శివశంకర్, కొత్తూరు మల్లేష్, మద్దూరి బాలసుబ్రమణ్యం, మద్దూరి బాల మురళీకృష్ణ, శ్రీకాంత్, చిత్తారి, సోమవారం శీను, మద్దూరు గోపాల్, మహేందర్, బస్తివాసులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా సంఘం బలోపేతం లక్ష్యంగా కృషి చేయాలి

**- ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఫైమిద**

**బాలాపూర్, నవంబర్ 17(నమస్తే ఉదయం):** భారత జాతీయ మహిళా సమాఖ్య సభ్యత్వ నమోదు కార్యక్రమం మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ యాదవ్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండలం మీర్ పేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య



ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ సభ్యత్వ నమోదు చేపడుతున్న మహిళలు

అతిథిగా హాజరైన మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డిఫైమిద మాట్లాడుతూ.. రోజురోజుకు మహిళలపై హింస పెరుగుతుందని, పురుషాధిక్య సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు చూడడం వల్ల సమాజంలో వివక్ష కొనసాగుతుందని మహిళల సమస్యల పరిష్కారం కోసం , మహిళల హక్కుల రక్షణ కోసం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం మహిళా సమాఖ్య బలోపేతం చేసి హక్కులకోసం పోరటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించ ఎమ్మెల్యే తనయుడు

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** కర్ణాటకలోని రాయచూర్ జిల్లా కేంద్రంలోని గంజ్ కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. నూతన వధూవరులు స్రవంతి రాజేష్ రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. ఈ



వివాహ వేడుకలలో పాల్గొన్న నాయకులు

కార్యక్రమంలో రాయచూరు జిల్లా కాంగ్రెస్ నాయకులు రవిబోస్ రాజ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, తిమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి

## డిసెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు బిజెపి పాదయాత్రలు

**- జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా బిజెపి జిల్లా , రాష్ట్ర నాయకులకు ,బిజెపిసీనియర్ నాయకులకు, రైతులకు, కార్మికులకు విద్యార్థులకు మేధావులకు, విద్యావంతులు భాగస్వాములు కావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి కోరారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాలలో డిసెంబర్ 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు ప్రజా సమస్యలపై మండల స్థాయి నుండి పాదయాత్ర కార్యక్రమం ఉంటుంది . డిసెంబర్ 1వ తేదీన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ పాదయాత్ర ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ..

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం కావస్తున్న ఆరు 6 గ్యారంటీలు అమలు చేయలేదని కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. సగంమందికి కూడా రుణ మాఫీ చేయలేదు. 42లక్షల మందికి అన్నారు కేవలం 22 వేల మందికే రుణమాఫీ చేశారు .మహిళలకు మహాలక్ష్మీ, గృహ, కల్యాణ లక్ష్మీ అన్నారు కానీ నేటికి ఏ లక్ష్మీలేదు.. నిరుద్యోగులు భృతి ఇవ్వలేదు, కాలేజీ పిల్లలకు స్కూటీలు లేవు..రైతులకు 500 బోనస్ అని చెప్పి మోసం చేసారు..పండించిన ఏఒక్క గింజ కొనడం లేదు వారు చెప్పిన 500 బోనస్ రాలేదు..విద్య వైద్యం,రోడ్లు ఇలా అనేక ప్రజా సమస్యల పై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ఉంటుంది.. కావున ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాదయాత్రలో రోజుకు 500మంది తగ్గకుండా పాల్గొనాలని బిజెవైఎం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఉంటుందని పాదయాత్ర చివరి రోజున గద్వాల నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మీర్జాపూరం రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు జిల్లా ఉపాధ్యక్షుడు కెకె రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, నల్లా రెడ్డి, అల్లం పూర్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## పకడ్బందీగా గ్రూప్ -3 పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ సంతోష్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** టీజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆదివారం గద్వాలలోని ఎస్ వి ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ కేంద్రాల్లో ముందే బయోమెట్రిక్ హాజరును పక్కాగా తీసుకున్నారో లేదోనని అడిగారు. ఏ ఒక్క అభ్యర్థి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష హాల్లోకి తీసుకెళ్లకుండా పక్కాగా తనిఖీ చేసినట్లు అక్కడి అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మొదటిరోజు ఉదయం జరిగిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,789 అభ్యర్థులు పరీక్షకు(55.88%) మంది హాజరయ్యారని, 3781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అండ్ సొసైటీ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,785 అభ్యర్థులు పరీక్షకు(55.83%) మంది హాజరయ్యారని 3,785 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. పరీక్షలను జిల్లా యంత్రాంగం పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వర్తించినట్లు తెలిపారు.



గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్ పి శ్రీనివాసరావు

గ్రూప్-3 పరీక్ష నిర్వహణను జిల్లా ఎస్పీ శ్రీనివాస రావుతో కలిసి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో తరగతి గదులను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో ఎంత మంది అభ్యర్థులు హాజరైనారు, గైర్హాజరు ఆయన వారి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి ప్రశ్నాపత్రాల బుక్ లెట్స్, ఓఎంఆర్ షీట్స్ ను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా సీల్ చేయాలన్నారు. పరీక్ష ప్రారంభానికి

## బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రతిభ చూపిన కొత్తకోట విద్యార్థి

**బెల్ట్ సర్టిఫికెట్ అందించిన కరాటే పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు**

**కొత్తకోట, నవంబర్ 17(నమస్తే ఉదయం):** ఈరోజు కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే డు ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్టు గ్రేడింగ్ టెస్ట్ 40 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు వీరిలో బేసిక్ మూమెంట్స్ కతస్ కిక్ లిఫ్టింగ్ మరెన్నో విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు అని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు వీరిలో ఎల్లో బెల్ట్ 10 ఆరెంజ్ 8, బ్లూ 8, మెరూన్ 8 సీనియర్ బ్రౌన్ 6 విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు ఈ విద్యార్థులను మన కరాటే అకాడమీ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని విద్యార్థులకు బెల్ట్ సర్టిఫికెట్ అందించి వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన కరాటే అకాడమీ విద్యార్థులు ఎస్ జి ఎఫ్ ఐ కరాటే ,వూషూ బాక్సింగ్ విభాగాలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో పథకాలు సాధిస్తూ ఉన్నారని ఈ సంస్థ ఎంతోమంది విద్యార్థులను తయారు చేస్తూ వారి నైపుణ్యాన్ని వెలికితీస్తూ ఈ జిల్లాలో మంచి పేరు తీసుకురావడం మన సంస్థకు గర్వకారణం అని వారు తెలియజేస్తూ మాస్టర్లను ప్రత్యేకంగా అభినందించారు క్లబ్ సీనియర్ కరాటే మాస్టర్స్ ఎస్ వెంకటేష్ రఫీ ఖాద్రి ఇఫ్తార్



జాఫర్ సాదిక్ జి హరీష్ యాదవ్ ఇంతియాజ్ మంజునాథ్ పరమేష్ ఎండి రియాజ్ వడ్డే శివరాజ్ బి కురుమూర్తి యాదవ్ అంజి జే సుమ అనిత రెడ్డి మొహమ్మద్ జాంగిర్ విద్యార్థులను అభినందించారు.



మండల జర్నలిస్టులను సన్మానించిన సదర్ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్

## సదర్ సందడి సక్సెస్...!

**సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**

**నందిగామ ,నవంబర్ 17 (నమస్తే ఉదయం):** యాదవుల సంస్కృతి సంప్రదాయానికి అద్దం పట్టే సదర్ ప్రదర్శనను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి సదర్ మహాసభ మండల అధ్యక్షులు కేశమోని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సదర్ సందడి వేడుకలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి, పలువురు రాజకీయ ప్రముఖులకు, గ్రామస్తులకు,భారీ సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటిన యాదవ సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ జర్నలిస్టుల దినోత్సవం పురస్కరించుకొని మండల జర్నలిస్టులను సన్మానించి సత్కరించారు.

## గ్రంథాలయంలో ఘనంగా కవి సమ్మేళనం

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం గద్వాల గ్రంథాలయ శాఖ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు అధ్యక్షతన కవి సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.

ముఖ్య అతిథులుగా విశ్రాంత తెలుగు పండితులు రామ్మోహన్ రావు హాజరయ్యారు. ఈ కవి సమ్మేళనంలో... గ్రంథాలయ ప్రాముఖ్యత విశేషాలు గద్వాల వైభవం గూర్చి కవులు పద్య వచన కవిత పాట రూపాలలో గానం




చేశారు. ఈ సందర్భంగా వారణాసి నాగేశ్వరచారి రచించబడిన శ్రీ సత్య నారాయణ స్వామి వ్రత గ్రంథాన్ని గ్రంథాలయ జిల్లా చైర్మన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల గ్రంథాలయంలో విద్యార్థుల అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు అన్ని కాంపిటేటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని భవిష్యత్తులో ఇలాంటి కవి సమ్మేళనాలు ఘనంగా నిర్వహిస్తామని చైర్మన్ తెలిపారు. గద్వాల అంటేనే విద్వత్ అని పేరు ఆ పేరుకు తగ్గట్టుగా గద్వాలలో విద్యుత్ గద్వాలకు ఆ పేరు తిరిగి వచ్చేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ రామాంజనేయులు, జిల్లా సాహిత్య కళావేదిక అధ్యక్షులు వారణాసి నాగేశ్వర చారి , ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్, కవులు కిషోర్ కుమార్, అనిమి రెడ్డి, రాజేష్, మనోజ్ దోత్రే, షరీఫ్, గోసాయి వేణు, కుమారి మహేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా ఆవులవారి.. హాల్ది సందడి

**నందిగామ,నవంబర్ 17 (నమస్తే ఉదయం):** శంషాబాద్ మండలం గొల్లపల్లి ఫామ్ హౌస్‌లో ఆదివారం ఆవుల సాగర్ - స్వాతి దంపతుల కూతురు నేత్ర హల్ది ఫంక్షన్ కన్నుల పండువగా సాగింది.



చిన్న పెద్ద వయోతారతమ్య భేదం లేకుండా అద్యంతం ఆటపాటలతో డిజె సౌండ్ సిస్టం మధ్య ఉల్లాసంగా ఉత్సాహంగా కొనసాగింది. శోభాయమానంగా జరిగిన ఈ హల్దీ ఫంక్షన్లో ఆవుల వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు సకుటుంబ సమేతంగా విచ్చేసి సందడి చేశారు.

## నేడు శంషాబాద్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంషాబాద్, నవంబర్ 17(నమస్తే ఉదయం):** శంషాబాద్‌లోని చిన్న గోల్కొండ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో వివిధ మరమ్మత్ ల నిమిత్తం సోమవారం సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాష తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, సంఘి గూడ, రషీద్ గూడ, హమీదుల్లా నగర్, పోశెట్టి గూడ, గొల్లపల్లి, బహదూర్ గూడ, లక్ష్మీ తాండ, రాయికుంట ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## ఇంటింటా కొనసాగుతున్న

# సమగ్ర సర్వే

### ధరూరు మండల కేంద్రంలో ఇంటింటా సర్వ వివరాలను సేకరిస్తున్న ఎన్యుమరేటర్ రేవతి



**గద్వాల జిల్లా ప్రతినిధి, (నమస్తే ఉదయం):** ధరూర్ మండలంలో ఇంటింటి సమగ్ర సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. అందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇళ్ల వద్దకు వెళ్లి ప్రత్యేకంగా వివరాలు సేకరిస్తున్నారు. ముందుగా హౌస్ స్టిక్ చేసి గుర్తించిన ఇళ్ల వద్దకు వెళ్లి సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో ఎన్యుమరేటర్ లు వివరాలు సేకరించారు. అందులో భాగంగా దరూర్ మండల కేంద్రం లో ఎన్యుమరేటర్ రేవతి ఆద్వర్యంలో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఇంటింటా తిరిగి కుటుంబాలకు సంబందించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులతో పాటు వివిధ వివరాలను పక్కాగా నమోదు చేసినట్లు వివరించారు. ఉద్యోగ, ఉపాధి, తదితర వివరాలను పక్కాగా నమోదు చేయడం జరుగుతుందన్నారు..

## గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పిటి శ్రీనివాస రావు

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** గ్రూప్ 3 రాత పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా ఆదివారం జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాస్‌రావు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్‌తో కలిసి జిల్లా కేంద్రంలో గల పరీక్షా కేంద్రాలను సందర్శించి



గ్రూప్ 3 పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్ పి శ్రీనివాసరావు

పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పరిశీలించారు. జిల్లా కేంద్రంలో గల ప్రాక్టిసింగ్ హై స్కూల్, ఎస్ విఎం డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్షా జరుగుతున్న తీరు, అభ్యర్థుల హాజరు, తదితర వివరాలు పరీక్ష కేంద్ర సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట డిఎస్పి సత్యనారాయణ, పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 ఎగ్జామ్స్

### పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

### గ్రూప్ -3 పరీక్షకు 55.85 శాతం అభ్యర్థులు హాజరు

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** జిల్లా వ్యాప్తంగా గ్రూప్ - 3 పరీక్షలు అదివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. అదివారం రెండు పేపర్లు నిర్వహించగా... సోమవారం మరో పేపర్‌కు పరీక్ష జరగనుంది. ఆదివారం ఉదయం 10



పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు



పరీక్ష హాల్లోకి వెళ్తూ తమ పేరును చూసుకుంటున్న అభ్యర్థులు

గంటల నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు పేపర్-2కు పరీక్ష నిర్వహించారు.. ఎగ్జామ్ రెండు విడతలుగా నిర్వహించనుండగా, ఉదయం 8 గంటల 30 నిమిషాల నుంచి 9 గంటల 30 నిమిషాల వరకు అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా గ్రూప్ 3 పరీక్షల కోసం 25 సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆదివారం మొదటిరోజు ఉదయం నిర్వహించిన గ్రూప్-3 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,789 అభ్యర్థులు పరీక్షకు(55.88%) మంది హాజరయ్యారని, 3781 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం పేపర్-2 హిస్టరీ, పొలిటికల్ సైన్స్ అండ్ సొసైటీ పరీక్షకు జిల్లాలోని 25 పరీక్ష కేంద్రాల్లో 8,570 అభ్యర్థులకు గాను 4,785 అభ్యర్థులు పరీక్షకు(55.83%) మంది హాజరయ్యారని 3,785 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని జిల్లా కలెక్టర్ తెలిపారు జిల్లా కేంద్రంలోని పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్ పీ టి.శ్రీనివాస్ రావులు సందర్శించి, పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా సెక్షన్ 144 అమలుపరిచారు.



గోశాలలో జరిగిన అన్న కూట్‌లో గోమాతకు దాన తినిపిస్తున్న దంపతులు



గోశాల సందర్శకులతో వ్యవస్థాపకులు ధర్మరాజ్ రాంకా

# గగన్ పహాడ్‌లోని సత్యం శివం సుందరం గోశాలలో ఘనంగా మహా అన్నకూట్ మహోత్సవ్

**రాజేంద్రనగర్, నవంబరు 17(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గగన్ పహాడ్ లో గల సత్యం శివం సుందరం గోచాలలో మహా అన్నకూట్ మహోత్సవ్ ఆదివారం ఘనంగా జరిగింది.

మహా అన్నకూట్ మహోత్సవ్ దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద, భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించబడుతున్న గౌశాల సత్యం శివం సుందరం గౌ నివాస్‌లో నిర్వహించబడింది

ధరమ్‌రాజ్ రాంఖా 84 సంవత్సరాల వయస్సులో ఉన్న వన్-మ్యాన్ ఆర్మీ ఇప్పటికీ అదే పాత ఉత్సాహం, స్ఫూర్తితో ఆవులకు సేవ చేస్తున్నాడు. 6వేల పైగా ఆవులకు ఆశ్రయం కల్పించడమే కాకుండా వాటిని రాచరికంగా చూస్తాడు మరియు వాటికి గౌరవప్రదమైన జీవితాన్ని ఇస్తున్నాడు.

దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద, ఉత్తమంగా నిర్వహించ బడుతున్న గౌశాల (ఆవు ఆశ్రయం) సత్యం శివం సుందరం గౌ నివాస్ నగరంలో గగన్‌పహాడ్‌లోని ఉమ్దా నగర్‌లో "మహా అన్నకూట్ మహోత్సవ్" నిర్వహించింది.

వేలాది మంది ఆవు ప్రేమికులు/జంతు ప్రేమికులు , భక్తులు రోజంతా ఈ వేడుక పాల్గొన్నారు

అన్నకూట్ పండుగను కొత్త ఆరంభంగా జరుపుకుంటారు. 'అన్నకూట్' యొక్క సాహిత్యపరమైన అర్థం "ఆహార పర్వతం". ఇది దేవునికి ఆహార నైవేద్యాన్ని దానిని తయారు చేయడంలో ఉన్న ప్రేమ మరియు భక్తిని సూచిస్తుంది. ఎంతో ప్రేమతో, భక్తితో తయారుచేసిన అనేక రకాల ఆహార పదార్థాలను భగవంతుడికి సమర్పించారు.ఏ సందర్భంగా పండిట్ శ్రీ హరిశ్చంద్రజీ కులకర్ణి మహాలక్ష్మీ పంచకుండియ మహాయజ్ఞం నిర్వహించారు. శ్రీ అనిరుద్ధ్ మధురమైన భజనలు ఆలపించారు.

గోశాలను 24 సంవత్సరాల క్రితం 84 ఏళ్ల ధరమ్‌రాజ్ రాంఖా స్థాపించారు. నగల వ్యాపారానికి స్వస్తి పలికి , గోవుల సంరక్షణకు తన జీవితాన్ని అంకితం చేశారు.

ఇది 8 ఎకరాల స్థలంలో ఉన్న 6000 కంటే ఎక్కువ ఆవులు, దూడలు, ఎద్దులకు (అన్నీ కబేళాల నుండి రక్షించబడ్డాయి) ఆశ్రయం కల్పిస్తుంది, 80,000 చదరపు అడుగుల ఆర్ సి సి షెడ్‌లలో ఈ ఆవులు ఉన్నాయి. దీనికి రెండు గౌశాలలు ఉన్నాయి-గగన్‌పహాడ్‌లో సత్యం శివం సుందరం గౌ నివాస్ మరియు బుర్జుగడ్డ వద్ద సత్యం శివం సుందరం గౌకేంద్ర. ఇక్కడి గోవులకు రాజభోగాలు ఇస్తారు. వాటి పాలను దూడలకు వదిలివేస్తారు.

ఆవు పేడను రైతులకు జీవ ఎరువుగా చాల సరసమైన ధరకు అందజేస్తారు.

ఇది మొత్తం భారతదేశంలోనే ఉత్తమంగా నిర్వహించ బడుతున్న ఆవు ఆశ్రయం. వీరి సంరక్షణకు 100 మందిని నియమించగా, నెలకు రూ.70 లక్షలు రన్నింగ్, మెయింటెయిన్‌కు వెచ్చిస్తున్నారు. 84 ఏళ్ల ధరమ్ రాజ్ రాంఖా ఒక వ్యక్తి సైన్యం, భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన జంతు గోవును రక్షించే లక్ష్యంతో, కబేళాల నుండి మృత్యువు దవడల నుండి రక్షించడం , రెండు గోశాలలను నడుపుతూ, గత 24 సంవత్సరాలుగా 6000 ఆవులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. సూత్రప్రాయంగా, ధరమ్ రాజ్ రాంకా గత 24 సంవత్సరాలుగా పాదరక్షలు ధరించడం మానేశారు.

చలికాలంలో సైతం పాదరక్షలు దహరించకుండా తిరుగుతూ ఉంటాడు, ఆటోలోనే ప్రయాణిస్తున్నాడు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, నూతన వధూవరులు కౌశిక్ రెడ్డి, చంద్రిక రెడ్డిలను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

# ఘనంగా కట్టా కౌశిక్ రెడ్డి, చంద్రికా రెడ్డిల వివాహ రిసిప్షన్

**హైదరాబాద్ (మన్నెగూడ), నవంబర్ 17(నమస్తే ఉదయం):** డీఎఫ్ఓ కట్టా దామోదర్ రెడ్డి, సునీత దంపతుల కుమారుడు కౌశిక్ రెడ్డి వివాహ రిసిప్షన్ ఆదివారం నగర శివారు మన్నెగూడ లోని వేద కన్వెన్షన్‌లో ఘనంగా జరిగింది.

ఈ రిసెప్షన్ వేడుకల్లో దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఏవి దినేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎం యుగంధర్ రెడ్డి, విక్రమసింహారెడ్డి, లతోపాటు పలువురు పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

### - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజ్ గిరి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని మల్కాజి గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని మౌలాలి డివిజన్ పరిధిలోని సుధా నగర్ మోడల్ కాలనీ, న్యూ వేంకటేశ్వర నగర్ , ద్వారకామాయి కాలనీ ఫేస్ 2 ఈ మూడు కాలనీల ప్రజల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి పర్యటించారు.

వక్ఫ్ బోర్డు రిజి స్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ చేసిన ప్రకటనతో భయాందోళనకు గురైన ప్రజలకు నేనున్నానని ఎమ్మెల్యే భరిసానచ్చారు.దాదాపు ముప్పై ఏళ్ల క్రితం ఏర్పాటయిన కాలనీలు, బస్తీల నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేస్తూ, పర్మిషన్లు ఇస్తూ ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు అనగా సి.సి.రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు కరెంట్ మీటర్లు వంటి ప్రభుత్వ పరమైన సౌకర్యాలు కల్పించడం జరిగింది.ఇప్పుడు హఠాత్తుగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని వక్ఫ్ బోర్డు ప్రకటించడం ప్రభుత్వ అనాలోచిత చర్య అని, దీని పై అవసరమైతే ప్రజల పక్షాన



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నిలబడి సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని, అన్నారు.

న్యాయపరమైన పోరాటానికి ఒక్క పైసా కూడా ప్రజలు ఖర్చు చేయవద్దని, మొత్తం ఖర్చు ఎంతైనా తానే భరిస్తామని ఎమ్మెల్యే అన్నారు.చిత్తశుద్ధి తో ప్రజల కంటే తానే ముందుండి పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే ఉండడం మా అదృష్టమని, ఎమ్మెల్యేతో




పర్యటనలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి స్వాగతం పలుకుతున్న కాలనీవాసులు

మాట్లాడిన తరవాత మాకు చాలా ధైర్యం వచ్చిందని, ఏ ఒక్క నాయకుడు కూడా వక్ఫ్ బోర్డు సమస్యపై స్పందించలేదని ప్రజలు అంటున్నారు అన్నారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు సుధనగర్ మోడల్ కాలనీ, న్యూ వేంకటేశ్వర నగర్ మరియు ద్వారకామాయి ఫేస్ 2 ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# రైతులపై మధ్యవర్తుల కంపెనీల దోపిడిని అరికట్టాలి

### సీడ్ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికై త్వరలో కార్యాచరణ

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్

**గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 17(నమస్తే ఉదయం):** జిల్లాలో అత్యధికంగా విత్తన పత్తిని సాగు చేస్తున్నటువంటి రైతులపై ఆర్గనైజర్ల మరియు కంపెనీల దోపిడీ ఎక్కువైందని వెంటనే దీన్ని అరికట్టకపోతే త్వరలో ఉద్యమ కార్యచరణ చేపడుతున్నట్లు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ అన్నారు. ఆదివారం గద్వాలలో నిర్వహించిన సీడ్ పత్తి రైతుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

గతంలో ఆర్గనైజర్లు జీ.వో.టి ఫలితాలకై కేవలం శాంపిల్ మాత్రమే తీసుకెళ్లే వారని, సీడ్ సర్టిఫికేషన్ అధికారి పర్యవేక్షణలో మాత్రమే శాంపిల్ తీయాలని, వారి ఆధీనంలోనే విత్తనపత్తి ఉండాలని జీవోటి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పిదప కంపెనీలు మిగతా విత్తన పత్తి గింజలను తీసుకెళ్లాలని అన్నారు.అలాగే ఆర్గనైజర్లు జిన్నింగ్ పేరిట,ఇన్సూరెన్స్ పేరిట



రైతులపై అధిక దోపిడి కి గురి చేస్తున్నారని సీ.సీ.ఐ నార్మ్స్ ప్రకారం కాకుండా అధిక జిన్నింగ్ చార్జీలు వసూలు చేస్తున్నారని,కేవలం లింటు సీడ్ కు మాత్రమే జిన్నింగ్ చార్జీలు వసూలు చేయాలని డిమాండ్ చేశారు.దూదిని రైతుల సమక్షంలోనే తూకం వేయాలని పెరిగిన పెట్టుబడి ప్రకారం ప్యాకెట్ పై రేట్లు పెంచాలని త్వరలో ఈ సమస్యల పరిష్కారానికై కార్యచరణ చేపడుతున్నట్లు అలాగే ఉన్నతాధికారుల దృష్టికి ఈ సమస్యల పరిష్కారానికై వారి దృష్టికి తీసుకెళ్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నాయకులు శ్రీనివాస్ యాదవ్,లవన్న,విష్ణు రంగస్వామి, చిన్న రాముడు,జమ్మన్న, ఆశన్న,బలిజరాజు,గుండన్న,ఉప్పరి కృష్ణ,రమేష్,నాగర్ దొడ్డి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్ GENERAL NEWS

సోమవారం 18, నవంబర్ 2024

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక




# రోటి కపడా రొమాన్స్ విజయం సాధించాలి: తేజా సజ్జా




హుషారు, సినిమా చూపిస్త మావ, మేం వయసుకు వచ్చాం, ప్రేమ ఇష్క్ కాదల్, పాగల్' వంటి యూత్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ప్రముఖ నిర్మాత, లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్.. సృజన్ కుమార్ బొజ్జంతో కలిసి నిర్మించిన చిత్రం 'రోటి కపడా రొమాన్స్'. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా, సోనూ ఠాకూర్, నువ్వేక్ష, మేఘలేఖ, ఖుష్బూ చౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రానికి విక్రమ్ రెడ్డి దర్శకుడు. నవంబరు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగిన తేజా సజ్జా విచ్చేశారు. ఈ సందర్భంగా తేజా సజ్జా మాట్లాడుతూ '' ఈ వేదిక మీద వున్న నూతన టాలెంట్‌కు ఈ సినిమా ఎన్నో ఏళ్ల కల.

ఈ చిత్రంతో నిర్మాత బెక్కెం వేణుగోపాల్ ఎంతో మంది నూతన నటీనటులను పరిచయం చేస్తున్నాడు.

ఆయన్ని చూస్తే ఎంతో ఇన్‌స్పయిరింగ్‌గా వుంటుంది. ఆయన ఇప్పటి వరకు తీసిన 14 సినిమాల్లో ఎంతో మంది దర్శకులను, రచయితలను, నటీనటులను సినీ పరిశ్రమకు పరిచయం చేశాడు. నేను కూడా కెరీర్ ప్రారంభంలో గోపీ ఆఫీసుకు వెళ్లేవాడిని. కానీ ఆయనతో సినిమా కుదరలేదు అన్నారు.

# 'కుబేర' ఫస్ట్ గ్లింప్స్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మచ్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'కుబేర'లో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న కంప్లీట్ డిఫరెంట్ పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌లు, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలు ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు హైలీ యాంటిసిపేటెడ్ కుబేర ఫస్ట్ గ్లింప్స్ ని లాంచ్ చేశారు. ఫస్ట్ గ్లింప్స్ ని ప్రతి లీడ్ రోల్ పై క్యూరియాసిటీ క్రియేట్ చేసేలా ప్రజెంట్ చేశారు. ధనుష్ స్లమ్స్ లో హంబుల్ లైఫ్ ని గడుపుతున్న వ్యక్తిగా పరిచయం అయ్యారు. ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ అతని ముఖంలో ఆనందంకనిపిస్తోంది. మరోవైపు, నాగార్జున తన కుటుంబంతో ముంబైలో నివసిస్తున్న సక్సెస్ ఫుల్ మ్యాన్ గా కనిపించారు. జిమ్ సర్భ్ బిలియనీర్ బిజినెస్ మ్యాన్ గా కనిపిస్తాడు, రష్మిక మందన్న పాత్ర ఆమె మధ్యతరగతి జీవితంలో అసంతృప్తితో పోరాడుతున్నట్లు కనిపిస్తుంది, మరింత ప్రోగ్రెస్ కోసం ఆరాటపడుతుంది. ప్రతి పాత్రని వారి ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్ తో పోరాడుతున్నట్లు ప్రజెంట్ చేశారు, గ్లింప్స్ పవర్ ఫుల్ మూమెంట్స్ ని అందిస్తోంది, ధనుష్ సంప్రదాయ తెల్లని లుంగీ, చొక్కా ధరించి కనిపించారు. అతని ముఖంలో అసంతృప్తి నోటీస్ చేయొచ్చు.శేఖర్ కమ్ముల క్లవర్ కట్ మనకు సమాధానాల కంటే ఎక్కువ ప్రశ్నలను రేకెత్తిస్తుంది. కథను ఎక్కువగా రివిల్ చేయకుండా పాత్ర పరిచయాలు, వారి ఎమోషనల్ ఆర్క్‌లపై దృష్టి సారిస్తుంది. ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్, రష్మిక మందన్న తమదైన ఎనర్జీని తెరపైకి తెస్తున్నారు.






## 'మహా సంద్రం' పూజా కార్యక్రమాలు

ప్రస్తుతం కొత్త కంటెంట్ చిత్రాలు వస్తున్నాయి. కొత్త తరం ఇండస్ట్రీలోకి వస్తూ డిఫరెంట్ సబ్జెక్టులతో ఆడియెన్స్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'మహా సంద్రం' అనే యాక్షన్ డ్రామాతో కొత్త టీం రాబోతోంది. నవీనీత్ రైనా హీరోగా రాబోతోన్న ఈ చిత్రానికి శేషు రావెళ్ళ, కార్తికేయ. వి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. వీవీఎం క్రియేషన్స్, కేవీఎం ఆర్ట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి కథ, కథనం, దర్శకత్వం బాధ్యతల్ని కార్తికేయ. వి నిర్వర్తించనున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దామోదర ప్రసాద్, ఎన్. శంకర్, సముద్ర, ఆర్. అనిల్ వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పూజా కార్యక్రమాల అనంతం దామోదర ప్రసాద్ క్లాప్ కొట్టగా.. ఎన్. శంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ముహూర్తపు సన్నివేశానికి సముద్ర గౌరవ దర్శకత్వం వహించారు. పద్మనాభరెడ్డి, రామసత్యనారాయణ స్క్రిప్ట్ అందజేశారు. ఈ చిత్రానికి ప్రేమ్ రాజ్ ఎనుముల డైలాగ్స్ అందించనున్నారు కళ్యాణ్ సామి కెమెరామెన్‌గా, జగదీష్ ఎడిటర్‌గా పని చేయనున్నారు.



# సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్

ప్రపంచ ప్రఖ్యాత యానిమేషన్, విఎఫ్ఎక్స్, గేమింగ్ రంగాలకు సంబంధించిన టెక్నాలజీ, టెక్నీషియన్స్‌ను ఒకటే చోటికి చేర్చి సందర్శకులకు పరిచయం చేసే ఇండియాజాయ్ మరియు సినిమాటికా ఎక్స్ పో మరోసారి అలరించడానికి సిద్ధమైంది. గతేడాది ఆవిష్కరించిన అంతర్జాతీయ ప్రదర్శనకు తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహా పలువురు ప్రముఖుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో ఈ ఏడాది సినిమాటికా ఎక్స్‌పో 2వ ఎడిషన్‌ను హెచ్.ఐ.సి.సి నోవోటెల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు.

తెలంగాణ ఐటి శాఖ సహకారంతో.. సినిమా, టెక్నాలజీ, సృజనాత్మకత వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ప్రపంచ ప్రఖ్యాత విజువల్ ఎఫెక్ట్స్ టెక్నీషయన్లను, ఫిలింమేకర్లను, సోనీ-యారీ-రెడ్ తదితర టెక్నాలజీ కంపెనీలకు చెందిన ప్రతినిధులను ఒకే చోట కలుసుకోవడానికి ఈ ఎక్స్‌పో వేదిక కానుంది.

2023లో జరిగిన సినిమాటికా ఎక్స్‌పోలో టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున, 'కల్కి' డైరెక్టర్ నాగ్ అశ్విన్, 'బాహుబలి-ఆర్ఆర్ఆర్' సినిమాటోగ్రాఫర్ కేకే సెంథిల్ కుమార్, తెలుగు సినిమాటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీజీ విందాతో సహా పలువురు సినీ ప్రముఖులు, టెక్నీషియన్స్ హాజరై తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ ఈవెంట్‌లో అత్యాధునిక సినిమా పరికరాలు, సాఫ్ట్‌వేర్‌లను ప్రదర్శనకు ఉంచడంతోపాటు, సెమినార్‌లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, కొత్త ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ అలరించనున్నాయి.

## తెలుగులో "భైరతి రణగల్"

కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆయన హీరోగా నటించిన "భైరతి రణగల్" సినిమా ఈ రోజు థియేటర్స్ లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. సూపర్ హిట్ మూవీ "మఫ్తీ"కి ప్రీక్వెల్ గా టాలెంటెడ్ డైరెక్టర్ నర్తన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. గీతా పిక్చర్స్ బ్యానర్ పై గీతా శివరాజ్ కుమార్ భైరతి రణగల్ చిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ తో తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంతోషంలో శివరాజ్ కుమార్ అభిమానులు సినిమాలోని ఆయన మేకోవర్ తో థియేటర్స్ వద్ద సందడి చేస్తున్నారు. "భైరతి రణగల్" చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్,



యోగి బాబు, దేవరాజ్ నటించారు. తెలుగులోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న శివరాజ్ కుమార్..."భైరతి రణగల్" మూవీతో ఇక్కడా మంచి విజయాన్ని అందుకోబోతున్నారు.

# ఊహించని ట్రాక్‌లో రకుల్

రకుల్ ప్రీత్ సింగ్ మళ్ళీ గ్లామర్ డోస్ పెంచేసింది. బాలీవుడ్ కు వెళ్లిన తరువాత ఊహించని ట్రాక్ లో వెళుతున్న అమ్మడు సోషల్ మీడియాలో కూడా గ్లామరస్ బ్యూటీలకు గట్టి పోటీని ఇస్తోంది. ఒక ఫోటోషూట్‌లో తెల్లని మోడ్రన్ అవుట్‌ఫిట్‌లో మెరిసిపోతూ ఆమె అభిమానులను మంత్రముగ్ధులను చేశారు. ఈ లుక్స్‌లో ఆమె అందం, హుందాతనం మరింత పెరిగి, సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున క్రేజ్ పొందింది. "మసాలా" మ్యాగజైన్ కవర్ పేజ్‌లో ఆమె ఈ లుక్‌తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇక నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తూ పొగడ్తలతో కామెంట్ బాక్స్ ను నింపేస్తున్నారు. రకుల్ ప్రీత్ తన సినీ ప్రస్థానాన్ని టాలీవుడ్‌లో "కెరటం" సినిమాతో స్టార్ట్ చేసింది. అయితే, "వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్" సినిమాతో తొలి సక్సెస్‌ను అందుకుని, తెలుగు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. తక్కువ సమయంలోనే ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, మహేష్ బాబు వంటి స్టార్ హీరోలతో జోడీ కట్టే ఛాన్స్‌ను అందుకుంది. తమిళ పరిశ్రమలో అడుగుపెట్టి అక్కడ కూడా మంచి గుర్తింపు పొందిన అమ్మడు, ఆ తర్వాత బాలీవుడ్‌లో కూడా అడుగుపెట్టింది. అక్కడ ఆమె నటనను నిరూపించుకుంటూ వరుసగా అవకాశాలు అందికుంది.

"దే దే ప్యార్ దే," "మేడే" వంటి సినిమాల్లో ముఖ్య పాత్రలు పోషించింది. అయితే ఇటీవల వచ్చిన "ఇండియన్ 2" డిజాస్టర్ అవ్వడంతో మళ్ళీ ఫామ్ కోల్పోయినట్లయ్యింది.

ఇన్ స్టాగ్రామ్ లో 23.7 మిలియన్ ఫాలోవర్స్‌తో రకుల్ ప్రీత్ మంచి క్రేజ్ అందుకుంటోంది. తన గ్లామర్ ఫోటోషూట్స్ తో పాటు, జీవితంలోని ప్రత్యేక క్షణాలను అభిమానులతో పంచుకుంటూ, నిత్యం హాట్ టాపిక్‌గా నిలుస్తున్నారు.



# "డ్రింకర్ సాయి" టీజర్ లాంచ్

ధర్మ, ఐశ్వర్య శర్మ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి". బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవరాజు లహరిధర్ నిర్మిస్తున్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "డ్రింకర్ సాయి" సినిమా టీజర్ ను సామాన్యులే సెలబ్రిటీలుగా ఆటో డ్రైవర్, ఎలక్ట్రీషియన్, ఏసీ మెకానిక్, మోటార్ మెకానిక్, వెయిటర్, కూలీ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఇస్మాయిల్ షేక్ మాట్లాడుతూ - "డ్రింకర్ సాయి" సినిమా టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాం.

ప్రేక్షకుల మనసుల్ని కదిలించే చిత్రమిది. చిన్న సినిమా ఓటీటీలో, పెద్ద సినిమా థియేటర్స్ లో చూడాలని అనుకుంటారు కానీ మా "డ్రింకర్ సాయి" సినిమా థియేటర్స్ లో బెస్ట్ ఎక్సిపీరియన్స్ ఇస్తుంది. త్వరలోనే "డ్రింకర్ సాయి" సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.




**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733